# పొట్టి కథలు

అతనికి పాతికేళ్ళుంటాయి. ఆమెకి ఇరవై ఏళ్ళుంటాయి. ఇద్దరూ మెడికల్ కాలేజీలో చదువుతున్నారు. అతడు ఆమెను గాఢంగా ప్రేమించాడు. ఆమె అతన్ని గాఢంగా ప్రేమించింది. ఆమె నతడు పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు. అతడి నామె పెళ్ళాడాలనుకుంది. కాని ఇద్దరికీ తగని సిగ్గు. తమ ప్రేమను తమ హృదయాల్లోనే దాచుకున్నారు. కనీసం చూపుల్లోనైనా ప్రేమను వ్యక్తం చేసుకోవడం వారికి చేతకాలేదు.

ఒకరాత్రి పది గంటలవేళ. ఇద్దరూ ఒంటరిగానే వున్నారు. గదిలో ఆమె ఎడమవేపు కిటికీవద్ద నిలబడివుంది. ఆకుపచ్చ నైలాన్ చీర ధరించి అప్సరసలా మెరిసిపోతోం దామె. కుడివేపు కిటికీ దగ్గిర నుంచుని అతడు ఏదో ఆలోచిస్తున్నాడు. టెర్లిన్ ప్యాంటూ, చొక్కాతో, రేగిన జుట్టుతో హాలీవుడ్ యాక్టర్లా వున్నా డతను.

ఆమె ఏదో మాట్లాడాలని నోరు తెరిసింది. మళ్ళీ సిగ్గు ముంచుకురాగా తలవాల్చుకుంది.

అతడూ ఏదో అనాలని తలపైకెత్తి మళ్ళీ నిట్టూర్పు విడిచి వూరుకున్నాడు.

ఆమె గదిమధ్యకు వచ్చి డ్రాయరు సొరుగులోంచి అతని ఫొటోతీసి చాల సేపు చూసింది; హృదయానికి హత్తుకుంది. ధైర్యంచేసి ముద్దుపెట్టుకుంది.

అతడు జేబులోంచి ఆమె ఫొటో తీసి తనూ ముద్దు పెట్టుకున్నాడు.

ఆమె ఫొటోకేసి చూస్తూ కొంచెం బిగ్గరగా, "రాజ్ ! నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు నన్ను ప్రేమిస్తున్నావో లేదో నాకు తెలియటం లేదు. తెలిస్తే మా నాన్నగారితో చెప్పి పెళ్ళి ఏర్పాట్లు వెంటనే చేయిస్తాను," అంది.

అతడు ఆమె ఫొటోకేసి చూస్తూ గొంతు సవరించుకుని, సిగ్గును అవతలకు నెట్టి బిగ్గరగానే అన్నాడు. "నేను నిన్నెంత కాలంనుంచీ ప్రేమిస్తున్నానో, నీ కోసం ఎంతగా తపించి పోతున్నానో నీకేం తెలుసు ? నువ్వు నన్ను ప్రేమిస్తున్నావో లేదో తెలియక ఎంత బాధపడుతున్నానో నీకేం తెలుసు ? ప్రేమిస్తున్నానని ఒక్కముక్క నాతో చెప్పివుంటే, ఈ పాటికి మా నాన్నగారితో నాకు వేరే సంబంధాలు చూడొద్దని చెప్పేయక వూరుకునే వాడినా ? ఎంత కఠిన హృదయరాలివి సుశీ ?" అన్నాడు.

ఇంత స్పష్టంగా తమ తమ ప్రేమలను వెల్లడించుకున్న తరవాతనైనా వారిద్దరికి పెళ్ళి జరిగి వుండవలసిందే. కాని విధి బలీయం.

అతడు అడయారులోని తన గదిలో కుడివేపు కిటికీ దగ్గిరగా కుర్చీ ఈడ్చుకుని, పుస్తకం తెరిచి చదవటానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆమె త్యాగరాయ నగర్‌లోని తన గది ఎడమవేపు కిటికీ దగ్గిరగా మంచం

లాక్కుని, లైటు ఆర్పేసి నిద్రపోవ టానికి ప్రయత్నిస్తోంది.

★ ★ ★

వైకుంఠ ద్వారాన్ని జయ విజయులు కాపలా కాస్తున్నారు. చీకటి బజారు వర్తకుడిలా వున్న ఒక ఆసామీ వొచ్చి లోపలికి పోనిమ్మన్నాడు.

జయుడు అతన్ని ఎగాదిగా చూసి "నువ్వెప్పుడన్నా పుణ్యం చేసిన పాపాన పోయావా ?" అని అడిగాడు.

"చెయ్యకేం ? ఈ మధ్యనే ఒక గుడ్డివానికి రెండు పైసలు దానం చేశాను" అన్నాడు చీకటి బజారు ఆసామి.

"నిజమేనా ?" అని జయుడు విజయుడి నడిగాడు. విజయుడు చిత్తా తిరగేసి "నిజమే" అన్నాడు.

"ఇంకేం చేశావు ?" అడిగాడు జయుడు.

"రెండ్రోజుల కిందటే ఒక కుంటి వాడికి ఒక పైస ఇచ్చాను."

చిత్తా చూస్తే అదీ నిజమేనని తేలింది.

"ఇంకా ?" అన్నాడు జయుడు.

ఆసామీ బుర్ర గోక్కుని "ఇంకేం లేదనుకుంటాను." అన్నాడు.

"ఏం చేద్దామంటావ్ వీణ్ణి" అని జయుడు విజయుడి నడిగాడు.

విజయుడు "ఏముంది ? ఆ మూడు పైసలూ వాడి మొహాన పారేసి చిత్రగుప్తుడి దగ్గిరికి తన్ని తగిలేద్దాం." అన్నాడు.

★ ★ ★

కొడుకు సరిగ్గా అన్నం తినడం లేదని, ఏది పెట్టినా వద్దంటాడని చెప్పి డాక్టర్ని సలహా అడిగాడు తండ్రి. "కుర్రాడికేదికావాలో కనుక్కుని, వాడే దడిగితే అది పెట్టండి" అన్నాడు డాక్టరు.

ఇంటికి వచ్చాక "ఏమన్నాడు డాక్టరు ?" అని అడిగింది భార్య.

"ఏదడిగితే అదల్లా పెట్టమన్నాడు."

తల్లి పిల్లాణ్ణి అడిగింది ఏం కావాలని. కొడుకు గారెలు కావాలన్నాడు. తల్లి గారెలుచేసి, రెండుగారెలుప్లేటులో పెట్టి తినమంది.

"నాకిల్లా సయించవు. బాగా మాడ్చి పెట్టు" అన్నాడు కొడుకు. తల్లి ఆ రెండు గారెల్ని నల్లగా మాడ్చిపెట్టింది. "ఇంకా మాడాలి" అన్నాడు కుర్రాడు. బొగ్గుల్లా అయ్యేవరకు మాడ్చిపెట్టింది తల్లి.

"తిను" అన్నాడు తండ్రి.

కుర్రాడు గారెలకేసిచూసి "నువ్వోటి తిను. నే నోటి తింటాను" అన్నాడు తండ్రితో.

తండ్రి నెత్తి కొట్టుకుని "ఖర్మ" అంటూ ఓ గారె కష్టపడి తినేశాడు.

ఇంతలో కుర్రాడు ఇల్లెగిరి పోయేట్టు గొల్లున ఏడుస్తూ "నాకీ గారె వద్దు. నాది నువ్వు తినేశావ్" అని ప్లేటు విసిరికొట్టాడు.

★★★

# పొట్టి కథలు

ఒక ముసలాయన పార్కులో సోఫా మీద ఒక్కడే కూర్చుని ప్రకృతి సౌందర్యాన్ని చూస్తూ ఆనందిస్తున్నాడు ఇంతలో ఆయనకి కొంత దూరంలో కూర్చున్న యువకుడు లేచి వచ్చాడు. ముసలాయన వద్దకు వెళ్ళి "టైమెంతయింది సార్" అని అడిగాడు.

ముసలాయన బదులు చెప్పలేదు పరధ్యానంగా వున్నట్టే మొహం పెట్టి కూర్చున్నాడు, యువకుడు ఆయనకి చెవుడేమో అనుకుని ఇంకా గట్టిగా అడిగాడు "టైమెంతయిందండీ" అని ముసలాయన తలెత్తి చూశాడుగాని మాట్లాడలేదు. యువకుడు విసుగు పుట్టి వెళ్ళిపోయాడు.

ఇదంతా చూస్తున్న మరొకాయన ముసలాయన దగ్గిరికెళ్ళి "మీ కు చెముడా ?" అని అడిగాడు

"లేదు "

"మరి ఆ అబ్బాయి అడిగిందానికి బదులు చెప్పలేదేం ?"

"ఇదుగో బ్రదర్, విను నామానాన నేను కూర్చుంటే ఆ కుర్రాడు ఎందుకు పలకరించాలి ? టైం చెబుతాననుకో ఏమవుతుంది ? పక్కన కూచుని ఏదో మాట్లాటం మొదలెడతాడు. నేనేదో మాట్లాడాల్సి వస్తుంది. అలా కొంత సేపు కబుర్లు అయినతరవాత మర్యాద కోసం నేను మా యిల్లు ఇక్కడికి దగ్గిరే కాస్త కాఫీ తాగి పోదువుగాని రావయ్యా అంటాను అతడు వస్తాడు. మా అమ్మాయి కాఫీ పట్టుకొస్తుంది. దానికి పదిహేడేళ్ళు అప్సరసలా వుంటుంది ఆ అమ్మాయిని వీడు చూసీ చూడగానే ప్రేమిస్తాడు వీడూ కాస్త ఎర్రగా బుర్రగానే వున్నాడు కనక మా అమ్మాయి కూడా వీణ్ణి ప్రేమించ వచ్చు నెమ్మదిగా బయట పెడతాడు మీ అమ్మాయిని పెళ్ళి చేసుకోవా లనుంది ఆ వంటా అని.

అమ్మాయి కూడా అదే మాట అంటుంది నేను ఇరకాటంలో పడతాను మా అమ్మాయి మాట తీసెయ్యలేక. చివరికి పెళ్ళి చేయక తప్పక పోవచ్చు. అదుగో అక్కడే వస్తుంది చిక్కంతా చేతికి రిస్టువాచీ కూడా లేనివాడికి నా పిల్లను ఎలా ఇవ్వనూ అంట ?" అని ముసలాయన కోపంగా లేచ్చకా్క పోయాడు

* * *

ఒకడు కాఫీ హోటల్లోకి వెళ్ళి మొత్తం రూపాయి టిఫిన్ తిన్నాడు సర్వరు బిల్లు ఇవ్వగానే పక్కికిలించి నవ్వుతూ "డబ్బు లేదయ్యా" అన్నాడు జబర్దస్తీగా

సర్వారు "దానికేముంది తెండి గోడమీద మీరు రూపాయి బాకీ అని రాసుకుంటాను ఈసారి వచ్చినప్పుడు ఇద్దరుగాని" అన్నాడు

బావుండదోయ్ వచ్చిన ప్రతి వాడూ నా పేరు చూస్తాడు "

ఎవరూ చూడరు అక్కడో మేకు కొట్టి మీ చొక్కా అడ్డంగా తగిలిస్తాను" అన్నాడు సర్వరు

★ ★ ★

ఫస్టుక్లాస్ కంపార్టుమెంటులో ఇద్దరు పెద్ద మనుషులు ప్రయాణం చేస్తున్నారు పెట్టెలో ఇంకెవ్వరూ ప్రయాణీకులు లేరు ఒకాయనకి బోరుకొట్టి రెండో ఆయన్ని పలకరించాడు

మీరూ మెడ్రాసేనా వెళ్ళేది ?

ఉహూ కాదు ఇదివరకోసారి మెడ్రాసెళ్ళాను నాకేం నచ్చలేదు

మొదటాయన ఎగరెట్టు తీసి వెలిగిస్తూ రెండోఅయనకి కూడా ఒకటివ్వబోయాడు

'ఉహూ ఇదివరకోసారి ఎగరెట్టు కాల్చాను నాకు పడదు

మొదటాయన కాసేపాగి "మీరేమన్నా వ్యాపారం చేస్తున్నారా ?" అని అడిగాడు

ఉహూ ఇదివరకోసారి వ్యాపారం చేశాను నష్టం వచ్చింది

మళ్ళీ అయిదు నిమిషాలు మౌనంగా గడిచాయి

కాసేపు పేకాడుకుందామా ?" అన్నాడు మొదటాయన

ఇదివరకోసారి ఆడాను నాకు అంత బాగా రాదు

ఒక అరగంట గడిచింది మొదటాయనకి ఇంకా ఆశ వదల్లేదు చేతి సంచిలోంచి 'జ్యోతి' తీసి "మంచి కథ లుంటాయి చదువుతారా ?" అని ఇవ్వబోయాడు

ఉహూ ఇదివరకు ఓసారి చదివాను నాకు నచ్చవు మా అబ్బాయికి మటుకు మహా ఇష్టం

మొదటాయన కసిగా అడిగాడు

ఐహూంకా మీ కొక్కడే కొడు కను కుంటాను

★★★

